(This question paper contains 2 printed pages)

Roll No.

Sl. No of Question Paper: 5190

Unique Paper Code: 208165

E

Name of the Paper: Functional Grammar and Language Skills
Name of the Course: B. A. (Prog.) Telugu B
Semester: I

Duration: 3 Hours | Maximum Marks : 75

Instructions for the Candidates : Write your Roll No. on the top immediately on receipt of this Question Paper.

1. ఏక – బహువచనాలు ఏర్పడే తీరును వివరించండి.

లేదా

క్రియాపదాలను గురించి విశదంగా రాయండి. 15

2. తెలుగు వాక్యం ఎన్ని రీతుల ఉన్నదో వివరించండి.

లేదా

అవ్యయాలను సోదాహరణంగా నిరూపించండి. 15

3. ఈ క్రిందివాటిలో *మూడింటిని* వివరించండి:

(i) అమహద్వాచకము (iv) తృతీయా విభక్తి
(ii) కృదంత ప్రత్యయము (v) సర్వనామాలు
(iii) విశేషణము (vi) ఉద్దేశ్యము 3X5=15

4. విద్యుచ్ఛక్తి కొరత వల్ల మీ ప్రాంతంలో ఏర్పడిన అసౌకర్యాన్ని వివరిస్తూ జిల్లా కలెక్టరు గారికి లేఖ రాయండి.

లేదా

వాణిజ్యాభివృద్ధికి బ్యాంకుల పని తీరును మెరుగుపర్చాలని కోరుతూ రాష్ట్ర మంత్రి గారికి లేఖ రాయండి. 10

5. (a) *రెండింటికి* పర్యాయ పదాలను రాయండి:

(i) స్వర్గము (iii) సరస్వతి
(ii) చంద్రుడు (iv) భూమి 2x2½=5

(b) *రెండింటికి* వ్యతిరేకపదాలను రాయండి:

(i) స్పష్టము (iii) భయము
(ii) ఉన్నాడు (iv) సమానము 2x2½=5

6. ఈ క్రింది అంశాన్ని చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

"ధర్మార్థకామమోక్షాల యందు, కళల యందు నేర్పునూ ప్రీతినీ కలిగించేవి కావ్యాలు" అని భామహుడనే గొప్ప ఆలంకారికుడు నిర్వచించాడు. సహృదయుల హృదయాన్ని రంజింపజేయటం, ఉపదేశింపజేయటం అన్నవి ఆ కావ్యధర్మాలు.అయితే, కావ్యప్రయోజనాలైన ఉపదేశం, ఆనందం అన్నవాటిలో ఏది ముఖ్యం? అనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అభినవగుప్తుడు ఆనందమే ప్రధానము అన్నాడు. కావ్యప్రయోజనం బ్రహ్మానంద సబ్రహ్మచారి అయిన ఆనందం అని నిశ్చయించాడు.

P.T.O

కావ్యము వల్ల కీర్తి, ధనసంపాదన, వ్యవహారజ్ఞానం, అమంగళ వినాశం, కాంతాసమ్మితమైన ఉపదేశం అన్నవి ప్రయోజనాలని మమ్మటుడు అనే ఆలంకారికుడు చెప్పాడు. వేదాలు ప్రభుసమ్మితాలు. అంటే ప్రభువుల వలె శాసిస్తాయన్నమాట. పురాణాలు అర్థప్రధానాలై మిత్రుని వలె బోధపరుస్తాయి. కావ్యాలు కాంతాసమ్మితాలు. మంచి అనుకూలవతి అయిన స్త్రీ తన రూపగుణప్రవర్తనలచే భర్త మనస్సును చూరగొని సవినయంగా మధురవాక్యాలతో వ్యంగ్యంగా కర్తవ్యాన్ని బోధించేటట్లు చమత్కారంగానూ, అందంగానూ వివరిస్తాయని ఆయన అభిప్రాయం.

తెలుగులో ఆదికవి అయిన నన్నయ ''జగద్ధితంబు''గా భారతాన్ని రచిస్తానన్నాడు. ఆయన కవిత్వానికి ఉపదేశం ప్రధాన మన్నమాట. తిక్కన "ఆంధ్రావళి మోదముం బొరయ" భారతాన్ని వ్రాస్తానన్నాడు. ఆయన ముఖ్యలక్ష్యం ఆనందమని తాత్పర్యం. పోతన కవిత్వానికి భక్తిసందేశం ప్రధానం.

కాలాన్ని బట్టి కావ్యప్రయోజనాలు మారతాయి. నన్నయ తన కాలంలో వైదికధర్మోపదేశార్థం భారత రచనను ప్రారంభించాడు. కృష్ణదేవరాయల ప్రబంధయుగం నాటికి ఆంధ్రజాతి భోగభాగ్యాలతో తులతూగుతున్నది. అందువల్ల ఆనందం ఆనాటి ప్రధాన కావ్యప్రయోజనం అయింది. ఉపదేశం అప్పుడు అప్రధానం. దక్షిణాంధ్రయుగ కవిత్వంలో ఉపదేశం పూర్తిగా విస్మరింపబడింది. ఆధునిక కాలంలో ఉపదేశానికే ప్రధానస్థానం ఇవ్వబడుతోంది.

శ్రీశ్రీ 'మహాప్రస్థానం'లో అభ్యుదయం వైపు పయనించాడు. కార్మిక కర్షకులు గొప్పవారని నిర్వచించి, వారి స్వేదజాలానికి విలువ కట్టలేమని చెప్పాడు. రాజులను కావ్యనాయకులుగా చేయటం మాని పేదలను, అనాథలను, భిక్షుకులను కావ్యవస్తువులుగా తీర్చిదిద్ది అభ్యుదయ దృక్పథాన్ని ప్రోదిచేసి కవిత్వం చెప్పాడు. రాయప్రోలు, విశ్వనాథ, జాషువా, జంధ్యాల వంటి కవులు సంప్రదాయరక్తిని, దేశభక్తిని, వర్ణవిద్వేషాలు లేని సర్వజనహితాన్ని తమతమ రచనల ద్వారా ప్రబోధించారు.

నేటి కవులు సంఘంలో జరిగే అన్యాయాలను, పెచ్చుపెరిగిన అవినీతిని ఎత్తిచూపి వాటికి దారితీసిన పరిస్థితులను ఖండిస్తున్నారు. దీనిని బట్టి కావ్యప్రయోజనం ఉపదేశమే అని స్పష్టపడుతున్నది.

సాహిత్యం వర్తమాన సమాజాశయాలకు ప్రతిబింబంగా ఉండాలని తిలక్ వంటి ఆధునిక కవులు నిర్దేశించారు. లలితకళలలో అత్యంతప్రధానమైన కవిత్వానికి ఆనందోపదేశాలు రెండూ ఆవశ్యకాలని మనము గుర్తించాలి.

<<@ ప్రశ్నలు @>>

(1) మమ్మటుడు చెప్పిన కావ్యప్రయోజనాలను వివరించండి.

(ii) ఎందువల్ల కావ్యాలను కాంతాసమ్మితాలు అన్నారు?

(iii) ఆనందం ప్రధాన కావ్యప్రయోజనమని ఎవరెవరు చెప్పారు?

(iv) ఆధునిక కవుల కవిత్వోద్దేశాలేమిటి?

(v) ఈ ప్రస్తావికకు ఒక మంచి శీర్షికను నిర్ణయించండి. 2x5=10